LVPEI
So that all may see

# వార్తలు @
## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

అక్టోబర్ 2016

### 16వ ద్వితీయ శ్రేణి కేంద్రం



ఆంధ్రప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లాలోని కపిలేశ్వరపురం విజన్ సెంటర్ స్థాయిని పెంచి గొడవర్తి సత్యనారాయణ మూర్తి ఐ సెంటర్ అనే కొత్త పేరుతో ఎల్విపి ఇఐ 16వ ద్వితీయశ్రేణి కేంద్రంగా 2016 ఆగస్ట్ 27వ తేదీన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మరియు వైద్య విద్యా మంత్రి డా కామినేని శ్రీనివాస్; నాస్కాం & సిఎంట్ లి. అధ్యక్షులు డా బివిఆర్ మోహన్ రెడ్డి; శ్రీ సర్వారాయ షుగర్స్ లి. జాయింట్ ఎండి శ్రీ ఎస్‌బిపిఎస్ కృష్ణమోహన్; అమలాపురం ఎంపి శ్రీ పి రవీంద్రబాబు; రాజమండ్రి ఎంపి శ్రీ మురళీమోహన్ మరియు మండపేట ఎంఎల్ఏ శ్రీ వి జోగేశ్వర రావు పాల్గొన్నారు.

### 5 నూతన దృష్టి కేంద్రాల ప్రారంభం

దృష్టి కేంద్రం # 135 రొంపిచెర్లలో, # 136 కారెంపూడిలో, # 137 బెల్లంకొండలో 2016 సెప్టెంబర్ 1వ తేదీన ప్రారంభించారు. దృష్టి కేంద్రం # 138 అచ్చంపేటలో మరియు # 139 ఫిరంగిపురంలో సెప్టెంబర్ 2వ తేదీన ప్రారంభించారు. ఈ ఐదు కేంద్రాలూ ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లాలో ఉన్నాయి. ఇవన్నీ గుంటూరు జిల్లా సత్తెనపల్లి మండలం ధూళిపాళ గ్రామంలోని ఎడ్వర్డ్ అండ్ సూనా బ్రౌన్ ఐ సెంటర్‌తో అనుసంధించబడి ఉన్నాయి. పెట్టుబడి ఖర్చులు వన్ సైట్ ఫౌండేషన్ చెల్లించారు.







### 36వ దృష్టి మాంద్య అవగాహనా కార్యక్రమం (లాప్) ప్లస్



ఆక్యుటెక్ ఇన్కా, యూఎస్ఎ సహకారంతో36వ దృష్టి మాంద్య అవగాహనా కార్యక్రమం (లాప్) ప్లస్ ను సెప్టెంబర్ 15-16వ తేదీలలో నిర్వహించారు. ఇందులో బంగ్లాదేశ్ నుంచి 9, నైజీరియానుంచి 2 ఆప్టోమెట్రిస్టులతో సహా 39మంది దృష్టి మాంద్య పునరావాస నిపుణులు పాల్గొన్నారు. డా హెన్రీ గ్రీన్ (క్లినికల్ ప్రొఫెసర్ మరియు లో విజన్ సర్వీస్ విశ్రాంత డైరెక్టర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆప్తల్మాలజీ, యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కేరోలీనా, యూఎస్ఎ; సహ స్థాపకులు మరియు అధ్యక్షులు, ఆక్యుటెక్ ఇన్కా, యూఎస్ఏ) అతిథి అధ్యాపకులు. ఆక్యుటెక్ట్ దూరదృష్టికై ఉపయోగకరమైన బయోప్టిక్ టెలిస్కోపులను తయారుచేసే ఏకైక సంస్థ. ఈ కార్యక్రమంలో డా గ్రీన్ ఈ పరికరాల ఉపయోగంలో హాండ్స్-ఆన్ సెషన్ నిర్వహించారు.



### పోస్ట్ గ్రాడ్యుయేట్లకు పీడియాట్రిక్ వర్క్‌షాప్

విజయవాడ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో పీడియాట్రిక్ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఒక వర్క్‌షాప్ ఆగస్ట్ 27వ తేదీన నిర్వహించారు. సత్వర టార్చిలైట్ పరీక్ష, రెడ్ రిఫ్లెక్స్ మరియు ఫండస్ పరీక్ష చేయడంలో హాండ్స్-ఆన్ సెషన్ ఈ వర్క్‌షాప్‌లో భాగం. పాల్గొన్నవారిలో మంగళగిరి, చిన్నోటుపల్లి, గుంటూరు మరియు విజయవాడల నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులున్నారు.



### గౌరవాలు & పురస్కారాలు

టైమ్స్ ఆఫ్ ఇండియా (టిఓఐ) నిర్వహించిన 'ఆల్ ఇండియా లైఫ్ స్టైల్ హాస్పిటల్ అండ్ క్లినిక్ ర్యాంకింగ్ సర్వే 2016' జాతీయ, ప్రాంతీయ (దక్షిణ) మరియు హైదరాబాద్ విభాగాలు మూడింటిలో ఆప్తల్మాలజీ రంగంలో ఉత్తమ ఆసుపత్రిగా ఎల్విపిఇఐని శ్రేణీకరించింది.

ఎస్ శివాజీ డిసెంబర్ 10వ తేదీన భుబనేశ్వర్ కళింగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్) లో జరగబోయే ఒడిషా రాష్ట్ర ఆప్తల్మాలజికల్ సొసైటీ వార్షిక సమావేశంలో ప్రొఫెసర్ బిశ్వంబర్ రాజ్‌గురు వక్తృత్వ పురస్కారాన్ని అందుకుంటారు

సృజన సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ రూపొందించిన 'ఔల్' అనే డయాబెటిక్ రెటినోపతిని గుర్తించి అంచనా వేయగల అతి తక్కువ ధరగల పోర్టబుల్ రెటినల్ ఇమేజింగ్ కెమెరా "ఆటోమేషన్" వర్గంలో 2000 డాలర్లు గెలుచుకోవడం ద్వారా అంతర్జాతీయ ది హాకదే ప్రైజ్ ఫైనలిస్టుగా ఎంపికయింది.

ఎల్విపిఇఐ భుబనేశ్వర్ ఆప్టోమెట్రిస్టులు 2016 ఆన్యువల్ అకాడమీ ఆఫ్ ఆప్టోమెట్రీ (ఎఎవో) ఫోటోగ్రఫీ పోటీలో ప్రాథమిక సంరక్షణా విభాగంలో ఈ క్రింది ప్రశంసలను అందుకున్నారు.

- కృష్ణ గోపాల్ పాండా: పోస్టీరియర్ విభాగంలో గ్రాండ్ ప్రైజ్ మరియు రెండవ స్థానం మరియు ఆంటీరియర్ విభాగంలో గౌరవ ప్రశంస.
- సుజోయ్ ముఖర్జీ; యాంటీరియర్ మరియు పోస్టీరియర్ విభాగాలు రెండింటిలో రెండు గౌరవ ప్రశంసలు

తారాప్రసాద్ దాస్ సెప్టెంబర్ 11వ తేదీన చెన్నైలో డా టి ఎన్ సి వేదాంతం మెమోరియల్ ఉపన్యాసాన్ని ఇచ్చారు. ఆయన "కంటెంపొరరీ రెటినల్ ఇమేజింగ్ టెక్నాలజీ ఇన్ డయాబిటిక్ రెటినోపతి: డౌన్ ది ఇన్నోవేషన్ లేన్" అనే అంశంపై ప్రసంగించారు.

ప్రశాంత్ గర్గ్ 2017 సంవత్సరానికి అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆప్తల్మాలజీ (ఎఎవో) గ్లోబల్ అడ్వైజర్స్ కమిటీ (జీఏసీ) సభ్యుడిగా నియమించబడ్డారు.

దృష్టి పునరావాస సేవలలో బ్రెయిలీ శిక్షకురాలు గోని నీలవేణి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నుంచి సెప్టెంబర్ 13న 'ఉత్తమ అధ్యాపకురాలు పురస్కారం' అందుకున్నారు. నీలవేణి 300 మంది తీవ్ర దృష్టి సమస్యలున్న పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, స్వచ్ఛంద కార్యకర్తలు మరియు సమాజ సేవకులతో సహా 1500కు పైగా వ్యక్తులకు శిక్షణనిచ్చారు.

స్వాతి కలికి అధిక ప్రమాదకరమైన కంటి క్యాన్సర్ చికిత్స కొరకు నూతన నిబంధనలను సిఓజీ (చిల్డ్రన్స్ ఆంకాలజీ గ్రూప్)తో కలిసి రూపొందించడానికి ఈయుఆర్‌బిజి (యూరోపియన్ రెటినోబ్లాస్టోమా గ్రూప్)చే ఆహ్వానించబడ్డారు.

### అతిథులు

డా హెన్రీ గ్రీన్, అధ్యాపకులు, ఆప్తల్మాలజీ విభాగం, యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కేరోలీనా; మరియు అధ్యక్షులు, ఆక్యుటెక్ ఇన్క్, యూఎస్ఏ; అతిథి ఉపన్యాసం: డిస్టెన్స్ విజన్: 'ఎ కీ టు ఎన్హాన్సింగ్ క్వాలిటీ ఆఫ్ లైఫ్'; 14 సెప్టెంబర్.

ప్రొఫెసర్ రేచల్ విలియమ్స్, ప్రొఫెసర్ ఆఫ్ ఆప్తాల్మిక్ బయోఇంజనీరింగ్, ఐ & విజన్ సైన్స్ విభాగం, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏజింగ్ & క్రానిక్ డిజీస్, యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్; 'ఆర్‌పిఈ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్, టాంపోనేడ్ ఏజంట్స్, సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఫర్ ది కన్జంక్టివా అండ్ కార్నియా అండ్ కాంటాక్ట్ లెన్సెస్'; 30 సెప్టెంబర్

## నేత్రదాన పక్షోత్సవం 2016



31వ నేత్రదాన పక్షోత్సవం ఆగస్ట్ 25 – సెప్టెంబర్ 8 వరకూ జరపబడింది. రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి (ఆర్ఐఈబి) తెలంగాణా మహబూబ్‌నగర్ జిల్లా నాగర్‌కర్నూల్‌లో నేత్రదాన అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. విశాఖపట్నం జిఎంఆర్ వరలక్ష్మి



ప్రాంగణంలోని మొహ్సిన్ నేత్రనిధి ఉపన్యాసాలు, ప్రచారాలు, ఒక ర్యాలీ నిర్వహించారు.



## ప్రపంచ అక్షరాస్యతా దినం 2016

ప్రపంచ అక్షరాస్యతా దినం సందర్భంగా సెప్టెంబర్ 8వ తేదీన నల్గొండలో హైదరాబాద్‌లోని స్వచ్ఛంద సంస్థ వెన్నెల విమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో ఒక ఉచిత కంటిపరీక్షా కార్యక్రమం నిర్వహించారు. డెవలప్‌మెంట్ అండ్ అసోసియేషన్ ఆఫ్ బ్లైండ్ (డిడబ్ల్యూఎబి) నడుపుతున్న పాఠశాల విద్యార్థులకు ఈ పరీక్ష చేయబడింది. జిల్లా విద్యాధికారి డా వై చంద్రమోహన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## స్ఫూర్తినిచ్చిన సహచరులు



ఎడతెరిపిలేని వానలవలన దగ్గరలోని ఏరుకు గండిపడి సెప్టెంబర్ 22వ తేదీన ఉదయం 9.30కి ధూళిపాళలోని ఎడ్వర్డ్ అండ్ సూనా బ్రౌన్ ఐ సెంటర్లోకి ఉన్నట్లుండి వరదనీరు వచ్చేసింది. నిమిషాలలో ఛాతీవరకూ నీళ్ళు భవనంలోకి వచ్చేసాయి. రోగులు మొదటి అంతస్తులో సురక్షితంగా ఉన్నారు కానీ అతిథిగృహం నుంచి సిబ్బంది వారిని చేరుకోలేకపోవడం వలన వారు ఒంటరైపోయారు. అసాధారణ సాహసం మరియు అంకితభావాన్ని ప్రదర్శిస్తూ, సిబ్బంది రోగి భద్రత మరియు క్షేమంకొరకు తమకున్న పరిమిత వనరులను సమీకరించుకున్నారు. తమ అనుభవాన్ని డా చైతాలి పటేల్ పంచుకున్నారు.

"మెట్ల ద్వారంలో సెక్యూరిటీ ఇన్–ఛార్జి సాంబశివరావు, రాంప్ మొదట్లో బయోమెడికల్ ఇన్–ఛార్జి మురళి నిలబడి పాములు మొదటి అంతస్తులోకి వచ్చి రోగులకు హాని చేయకుండా అడ్డుకున్నారు. నీళ్ళు తగ్గవని గుర్తించి ఉదయం 11 గంటల సమయంలో సీనియర్ వీటీ అఖిల్, వార్డ్ సిస్టర్ ప్రియాంక శస్త్రచికిత్స అయిన రోగుల పాచ్‌లను తీసి, టార్చిలైట్‌లో అందరు రోగులనూ పరీక్షించడం ప్రారంభించి, మందులు ఇవ్వడం మొదలుపెట్టారు. హౌజ్ కీపింగ్ సిబ్బంది సైదమ్మ అందుబాటులో ఉన్న ఆహారాన్ని ప్రతి రోగికి అందించి, ప్రతి ఒక్కరినీ వెచ్చగా ఉంచారు. మధ్యాహ్నం ఒంటిగంటకు అడ్మినిస్ట్రేటర్ వెంకట్, ఓటీ టెక్నీషియన్ సురేష్, రాఘవరెడ్డి నీళ్ళలో నుంచి నడిచివెళ్ళి వంట సరుకులు తేగలిగారు. వెంటనే క్యాంటీన్ అధికారి వెంకటరావు రోగులందరికీ భోజనం తయారుచేసారు. కారంచేడు అడ్మినిస్ట్రేటర్ వాసుబాబు, అతని సిబ్బంది మధ్యాహ్నం 2 గంటలకి మరింత ఆహారం తీసుకుని వచ్చారు. ఆ తరువాత కేవీసీ సిబ్బంది మొత్తం, మిగిలిన ధూళిపాళ సిబ్బందితో చుట్టూ తిరిగి రాగలిగారు. మా రోగుల క్షేమం కోసం సుళ్ళు తిరుగుతున్న నీళ్ళల్లోనుంచి వారు చాలాదూరం నడిచి వచ్చారు. నీళ్ళు తగ్గడం మొదలవగానే సీనియర్ అడ్మినిస్ట్రేటర్ షహీదా ప్రతి పోస్ట్–ఆప్ రోగి చిరునామా, ఫోన్ నంబరు రాసుకుని, వెంట ఒక సిబ్బంది సభ్యుడిని ఇచ్చి ఇంటికి పంపడానికి ఏర్పాటు చేసింది.

సాయంత్రం 4 గంటల ప్రాంతంలో నీళ్ళు గణనీయంగా తగ్గిపోయాయి. ఆసుపత్రిలో అరడుగు మందం బురద, చెత్త మిగిలిపోయాయి. వెంటనే ప్రతి ఒక్కరూ చీపురు, తుడిచేబట్టలు తీసుకుని శుభ్రం చెయ్యడం ప్రారంభించారు. సమాచారం అందగానే ఐకేర్ బృందం హైదరాబాద్ నుంచి బయలుదేరి, రోడ్లు కూలిపోతున్నప్పటికీ కొన్ని గంటలలో ధూళిపాళ చేరుకున్నారు. కేవలం రెండు రోజులలో ఆసుపత్రి మొత్తం శుభ్రమయింది. కొత్త వ్యవస్థలు స్థాపించారు. అన్ని పరికరాలను సరిచూసారు. సత్వరంగా ఔట్ పేషంట్ పనులు తిరిగి మొదలుపెట్టడానికి స్లిట్–లాంపులను బాగుచేశారు. ఈ అత్యద్భుత మార్పు ఎల్విపిఇఐ బృందం యొక్క "కలిసికట్టుతనం", "రోగి ముందు" విలువలను మహత్తరంగా బలపరిచింది!






## వార్షికోత్సవాలు

1వ వార్షికోత్సవం – నారైన్ దాస్ & మొర్బాయి బుధరాణి ఐ సెంటర్, రాయగడ, ఒడిషా; 31 ఆగస్ట్

జిల్లా కలెక్టర్ శ్రీ గుహ పూనం తపస్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా జే కె పేపర్ మిల్స్ లి ఉపాధ్యక్షులు శ్రీ భరత్ అగ్రవాల్, రాయగడ జిల్లా సిడిఎంవో డా ఆనంద్ పధి, నారైన్ దాస్ & మొర్బాయి బుధరాణి ట్రస్టు (ఎన్ఎంబిటి) ప్రతినిధి శ్రీ తుషార్ యరమల్ పాల్గొన్నారు. సిబ్బంది సాంస్కృతిక ప్రదర్శననిచ్చారు.



11వ వార్షికోత్సవం – కిస్మత్‌పూర్ విజన్ సెంటర్, గుళ్ళపల్లి ప్రతిభా రావు ప్రాంగణం, హైదరాబాద్, తెలంగాణా; 1 సెప్టెంబర్

13వ వార్షికోత్సవం – నాగర్‌కర్నూల్ విజన్ సెంటర్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణా; 7 సెప్టెంబర్

13వ వార్షికోత్సవం – కొత్తపేట విజన్ సెంటర్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణా; 15 సెప్టెంబర్

13వ వార్షికోత్సవం – కొల్హాపూర్ విజన్ సెంటర్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణా; 18 సెప్టెంబర్

4వ వార్షికోత్సవం – నేరడిగొండ విజన్ సెంటర్, ఆదిలాబాద్ జిల్లా, తెలంగాణా; 24 సెప్టెంబర్

## దాతలు – ఆగస్ట్

**కొచ్చి**

జాయ్ అలుక్కాస్ ఫౌండేషన్

**హైదరాబాద్**

అరబిందో ఫార్మా లి.
ఎ వి రామారావు
బి బి సాయి వరప్రసాద్ తంగిరాల
మీరా నవల్గారియా
నరేంద్రకుమార్ గుప్తా
ప్రశాంత్ గార్గ్
పి ఆర్ ఇటాలియా
రాజమోహన్
తనూ అగర్వాల్
వేదా మంచికంటి

**ముంబై**

అఖిలేష్ సురేష్ గుప్తా

**ప్రకాశం జిల్లా**

శ్రీనివాసరావు దాసరి

**విశాఖపట్నం**

అపోలో డయాగ్నోస్టిక్స్
బి శ్రీనివాస్, s/o. కనకలింగేశ్వరరావు
చీమలపాటి చిన్న గణేశ్వరరావు
డి ఎస్ రమేష్ s/o. డి ఎస్ ప్రకాష్ రావు
కడరి శామ్యూల్
ఎం వి ఎస్ మూర్తి
పెంటకోట నరసింహమూర్తి
టి సత్యవతి
వెంకట సూర్యారావు కంచెర్ల

**విజయనగరం**

గంటి నరసింహమూర్తి

## ఐ–పెప్ 2016

ఆఫ్తల్మాలజీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యా కార్యక్రమం ఐ–పెప్ 2016 లో దేశం నలుమూలలనుంచి 175 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 19–25 సెప్టెంబర్ మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా కోయంబత్తూరు మెడికల్ కాలేజీ ఆఫ్తల్మాలజీ విభాగ పూర్వ అధిపతి మరియు ఎల్విపిఇఐలో ప్రస్తుత విజిటింగ్ ఫాకల్టీ డా వి ఆర్ విజయరాఘవన్ పరీక్షా పునశ్చరణపై ఒక ఫ్రీ ఐ–పెప్ సెషన్ నిర్వహించారు.




ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఈ–మెయిల్ : info.hyd@lvpei.org

పాటియా, భుబనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ–మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ–మెయిల్: info.vizag@lvpei.org

కోడే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ–మెయిల్: KVC-appointment@lvpei.org